మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ    పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర    సంపుటి : 08    సంచిక : 151    శనివారం    22 - 11 - 2025    పేజీలు: 8    వెల: 4

## ఆర్టీసీ బస్సులో ఫ్రీ టికెట్‌తో ప్రయాణించిన నారా భువనేశ్వరి



2లో..

# ఏంటీ నిర్లక్ష్యం?

- స్కూల్ ను శుభ్రంగా ఉంచుకోవడం తెలీదా ?
- ప్రధానోపాధ్యాయుడిపై కలెక్టర్ రాజకుమారి అసహనం
- హెచ్‌ఎంతోపాటు ఎంఈఓ కు సోకాస్ నోటీస్ జారీ



మనగళం, నంద్యాల : నంద్యాల పట్టణంలోని నంద మూరినగర్ లో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ ను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హైస్కూల్‌ను కలియతిరిగారు. పరిసరాలతోపాటు మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండడంతో జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా తరగతి గదులను పరిశీలిం చారు. విద్యార్థులతో ఈ సందర్భంగా కలెక్టర్ ముచ్చటిం చారు. విద్యాబోధన, వసతులు, మధ్యాహ్న భోజనం తదితర విషయాలను విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నందున అత్యవసర పరిస్థితుల్లో బహి



2 లో..



## పాకిస్థాన్ ఫైసలాబాద్‌లో

# గమ్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

**బాయిలర్ విపరీతంగా పేలిపోవడంతో 15 మంది మృతి**

మన గళం డెస్క్ : పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని ఫైసలాబాద్‌లో శుక్రవారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఓ గమ్ ఫ్యాక్టరీలో బాయిలర్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలిపోవడంతో కనీసం 15 మంది అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పలువురు తీవ్రంగా గాయపడటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని స్థానిక మీడియా

2 లో..

## ఘనంగా సుమన్ టీవీ డోన్ కార్యాలయ

# ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



(మన గళం,డోన్) : సుమన్ టీవీ డోన్ కార్యాల యు ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. కర్నూలు నగరం లోని నరసింహారెడ్డి నగర్‌లో ఉన్న హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్స్ సెల్లార్‌లో ఈ కార్యక్రమం జరి గింది. ఈ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లా, ఉమ్మడి మహబూబ్ నగర్  జిల్లాల ఫ్రాంఛైసీ పార్ట్ నర్,ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్ క్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం జరిగింది. కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లాల సుమన్ టీవీ ఇన్ ఛార్జ్ ఎన్.జీ.కిరణ్, సీనియర్ కరెస్పాం డెంట్ యస్.బీ.నందకిషోర్, నంద్యాల సుమన్ టీవీ డైరెక్టర్ లోకేష్, రిపోర్టర్ కిషోర్, హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్స్ ఇన్ ఛార్జ్ వేముల శివప్రసాద్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కాటం సాయి, యాంకర్ హర్షవర్ధన్, కెమెరామెన్ వికాస్, న్యాయవాది కోటి యాదవ్, మల్లి,నరేష్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారిగా కుప్పకూలిన

# ఫైటర్ జెట్



- పైలట్ పరిస్థితిపై స్పష్టత లేకపోవడంతో ఆందోళన
- ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ స్పందన కోసం ఎదురు చూస్తున్న అధికారులు

మన గళం, దుబాయ్ : దుబాయ్‌లో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ఎయిర్ షోలో భారత స్వదేశీ యుద్ధవిమానం తేజస్ కుప్పకూలిన ఘటన కలకలం రేపింది. శుక్రవారం మధ్యాహ్నం ప్రదర్శనలో భాగంగా అద్భుత గాల్లోకాసులు చూపిస్తున్న సమయంలో విమానం ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయి భూమిని ఢీకొట్టింది. ఢీకొన్న క్షణంలోనే దట్టమైన

2 లో..

# బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి







మనగళం, ప్రత్యేక ప్రతినిధి : బీజేపీ బలో పేతానికి నాయ కులు, కార్యకర్త లు కృషి చేయా లని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నా రెడ్డి దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.  చిత్తూ రు, అనంతపురం జిల్లాలలో బీజేపీ మండల అధ్యక్షు లు,  జిల్లా పదాధికారులతో ఆయన సమావేశమయ్యారు. పార్టీకి సంబంధి ంచిన వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు గ్రామాల్లో పర్యటించి కూటమి ప్రభుత్వంతోపాటు కేంద్రం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రధాని నరేంద్రమోడీ పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరును ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు.




## కేంద్ర ప్రభుత్వ పథకాలను

# వినియోగించుకోవాలి

**- దిశ ఛైర్మన్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు**

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని  దిశ ఛైర్మన్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు అధ్యక్షతన దిశ సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, స్టేట్ లెవెల్, జిల్లా స్థాయి దిశా కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు హాజరయ్యారు. ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాల కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేవనకొండ, ఆస్పరి, ఆలూరు, మంత్రాలయం, పత్తికొండ మండలాలు కూరగాయల మీద ఆధారపడిన ప్రాంతాలని,  రూరల్ హాట్ లను ఏర్పాటు  చేయాలని కలెక్టర్ ను కోరారు. రైతులు పండించిన పంటలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కర్నూలు మార్కెట్

2 లో..

## నవంబర్ 23న భారత్

# బంద్‌కు మావోయిస్టుల పిలుపు

**దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని కేంద్ర కమిటీ పిలుపు**



మన గళం, న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాతో పాటు పలువురు మావో యిస్టులు మృతి చెందడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసి న మావోయిస్టు పార్టీ, నిరస నగా నవంబర్ 23న భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట విడుదలైన లేఖలో పోలీసులు హిడ్మా బృందాన్ని పట్టుకుని క్రూరంగా హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా

2 లో..

# 24న కొడంగల్‌కు సీఎం రేవంత్ రెడ్డి రాక



మనగళం, వికారాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 24వ తేదీన వికారాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. కొడంగల్ శివారులోని ఎనికేపల్లి గేటు వద్ద అక్షయ పాత్ర ఫౌండేషన్ కిచెన్ షెడ్యూకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం హక్కింపేటలో ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు శంకుస్థాపన చేయనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు.

# పాకిస్థాన్ ఫైసలాబాద్‌లో గమ్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు



తెలిపింది. పేలుడు తీవ్రత అంతగా ఉండటంతో ఫ్యాక్టరీ భవనం భారీగా దెబ్బతింది. చుట్టుపక్కల ఇళ్లు కూడా పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక బృందాలు ఘటనాస్థలానికి చేరుకుని శిధిలాల్లో చిక్కుకున్న కార్మికులను వెలికితీసేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. పేలుడు అనంతరం ఫ్యాక్టరీ యజమాని ఘటనాస్థలం నుంచి పరారైనట్లు సమాచారం. స్థానిక పోలీసులు ఫ్యాక్టరీ మేనేజర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పేలుడుకి గల కారణాలు ఏమిటన్నది ఇంకా స్పష్టంగా తెలియకపోవడంతో విచారణ ప్రారంభమైంది. గతంలోనూ ఇలాంటి ఘటనలు పాకిస్థాన్‌లో తరచూ జరుగుతున్నాయి. పంజాబ్ సీఎం మరయం నవాజ్ షరీఫ్ ఈ ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల లోపాలే ఇలాంటి ప్రమాదాలకు ప్రధాన కారణమని స్థానిక మీడియా తరచూ ప్రస్తావిస్తోంది. ఇదే ఫైసలాబాద్‌లో గత ఏడాది బాయిలర్ పేలుడు జరిగి 12 మంది చనిపోగా, వారం క్రితం కరాచీలోని బాణసంచా కేంద్రంలో పేలుడు సంభవించి నలుగురు మృతిచెందారు.

# తేజస్ యుద్ధవిమానం దుర్ఘటనతో దుబాయ్ ఎయిర్ షోలో కలకలం

మంటలు ఎగసిపడడంతో అక్కడున్న వేలాది మంది ప్రేక్షకులు భయాందోళనకు గురయ్యారు. దుర్ఘటన తర్వాత వెంటనే సంఘటన ప్రదేశాన్ని భద్రతా సిబ్బంది చుట్టుముట్టి రక్షణ చర్యలు ప్రారంభించారు. ప్రమాదం జరిగిన తీరు తీవ్రతను పరిశీలిస్తే పైలట్ ప్రాణాలతో బయటపడే అవకాశాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, పైలట్ పరిస్థితిపై ఇంకా అధికారిక సమాచారం బయటకు రాలేదు. చిత్రీకరించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనపై భారత్ వైమానిక దళం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ప్రమాదానికి కారణాలు ఏమిటి? సాంకేతిక లోపమా? లేక ప్రదర్శనలో జరిగిన అకస్మాత్ సమస్యేనా? అనేదంపై స్పష్టత కోసం చాలా దేశాల రక్షణ వర్గాలు ఎదురు చూస్తున్నాయి. తేజస్ ప్రదర్శన ఎల్లప్పుడూ ఎయిర్ షోలలో ప్రధాన ఆకర్షణగా ఉండటంతో ఈ ప్రమాదం అంతర్జాతీయంగా కూడా దృష్టిని ఆకర్షించింది. తేజస్ యుద్ధవిమానం పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో బెంగళూరులోని హిందూస్తాన్ ఎరోనాటిక్స్ లిమిటెడ్ రూపొందించిన అత్యాధునిక ఫైటర్ జెట్. భారత రక్షణ రంగ సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపించిన ఈ విమానం ఇలాగే కుప్పకూలడం చర్చనీయాంశమైంది. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభం కానుందనే సమాచారం అందుతున్నా అధికారిక వివరాలు వెల్లడి కావడానికి ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉంది.

# నవంబర్ 23న భారత్ బంద్‌కు మావోయిస్టుల పిలుపు

చూపించారని ఆరోపించింది. నవంబర్ 18న అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా, ఆయన భార్య రాజే, మరికొందరు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలకు స్థానిక ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించి అనంతరం ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లా పువ్వర్తి గ్రామానికి తరలించారు. కుటుంబ సభ్యుల సమక్షంలో అంత్యక్రియలు పూర్తయ్యాయి. మావోయిస్టు పార్టీ లేఖలో, ఇటీవలి నెలల్లో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్లకు ప్రతిస్పందనగా బంద్ అవసరమని పేర్కొంది. ఈ ఏడాది మేలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు, అందులో అగ్రనేత బసవరాజు మృతి చెందడం గమనార్హం. ఆ ఘటనపై కూడా పార్టీ జూన్ 10న భారత్ బంద్‌కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' నేపథ్యంలో దేశంలోని పలు రాష్ట్రాల్లో మావోయిస్టు ప్రాబల్యం భారీగా తగ్గింది. భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్లు వేగవంతం చేయడంతో వందలాది మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో చనిపోవడం, మరికొందరు లొంగిపోవడం వల్ల పార్టీ బలహీనమైంది. 2026 మార్చి నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. నవంబర్ 23న బంద్ పిలుపుతో మావోయిస్టుల స్పందన ఎలా ఉండబోతుందన్న దానిపై అధికారులు అప్రమత్తంగా నిఘా పెట్టారు.




# ఏంటీ నిర్లక్ష్యం?

ర్భామికి బయటకు వెళ్తున్నామని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కలెక్టర్ ప్రధానోపాధ్యాయుడి తీరుపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఏంటీ నిర్లక్ష్యం స్కూల్ ను పరిశుభ్రంగా ఉంచుకోవడం తెలీదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా మూడు రోజుల నుంచి గుడ్డు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. హెచ్ ఎం సరైన సమాధానం చెప్పకపోవడంతో ఆగ్రహించిన కలెక్టర్ ప్రధానోపాధ్యాయుడితోపాటు ఎంఈఓకు సో కాజ్ నోటీస్ జారీ చేయాలని డీఈఓకు సూచించారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

యార్డులో ఆర్డీఎఫ్ నిధులతో మల్టీ కోల్ స్టోరేజ్ నిర్మాణాలు మధ్యలో ఆగిపోయాయని, వీటిని పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. వ్యవసాయానికి సంబంధించి ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన (పీఎంకేఎస్ వై) చాలా ముఖ్యమైన పథకమన్నారు. 2019 నుండి నిధులు రావడం లేదని చెప్తున్నారని, ఇందుకు సంబంధించిన వివరాలు ఇస్తే, నిధుల మంజూరు కోసం కృషిచేస్తామన్నారు. నేషనల్ లైవ్ మిషన్ పథకంలో భాగంగా గొర్రెలు,మేకల యూనిట్ లను ఏర్పాటు చేసుకునే విధంగా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని జిల్లా పశు సంవర్థక శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో డ్రిప్ ఇరిగేషన్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. టమాటా జ్యూస్ ఫ్యాక్టరీ నిర్మాణం పనులు జరుగుతున్నాయని, త్వరలోనే అందుబాటులోకి రానుందన్నారు. ఆస్పరి మండలంలో తీవ్రమైన తాగునీటి సమస్య ఉందని, స్పెషల్ ఫండ్ కేటాయించి నీటి సమస్య తీర్చాలని కలెక్టర్ ను కోరారు. జల్ జీవన్ మిషన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి జిల్లాలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీ అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ కు సంబంధించి హొళగుంద పీహెచ్సీ లో వైద్యుల కొరత ఉన్నందున డెలివరీలకు సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆస్పరి మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ లో పెండింగ్ లో ఉన్న భవన నిర్మాణం పూర్తి చేస్తే పిల్లలు వలసలు వెళ్లకుండా అక్కడే ఉండి అడ్మిషన్ అయి చదువుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా అన్ని పార్లమెంటు నియోజకవర్గాల్లో సెంట్రల్ స్కూల్స్ ఉన్నాయని, కర్నూలు పార్లమెంట్ లో లేదని, ఇందుకోసం ప్రతిపాదనలు పంపాలని ఎంపీ కలెక్టర్ ను కోరారు. పి ఎం కె ఎస్ వై కింద వాటర్ షెడ్ ప్రాజెక్ట్ లకు సంబంధించి ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలను తనకు ఇవ్వాలని, నిధుల మంజూరు కోసం కృషి చేస్తానని ఎంపీ డ్వామా ఏపిడికి సూచించారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలులో పురోగతి తీసుకొని రావాలని, ఈపథకంపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని విద్యుత్ శాఖ ఎస్‌ఈ ని ఆదేశించారు. సివిల్ సప్లైస్ కి సంబంధించి తాను కేంద్రంలో వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ కమిటీ సభ్యుడిగా ఉన్నానన్నారు. కర్నూలు లో స్థలం చూపిస్తే ఇక్కడే డివిజనల్ ఆఫీసు ఏర్పాటు చేస్తారని ఎంపీ తెలిపారు. నేషనల్ హైవే కి సంబంధించి కర్నూలు నుండి బళ్లారి ఉన్న స్టేట్ హైవే ను నేషనల్ హైవే లో కన్వర్షన్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీ అధికారులకు సూచించారు. నగరంలో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు తగిన డిజైన్, ఎస్టిమేట్ లు సిద్ధం చేసి పంపాలని డీఎస్ డీఓను ఆదేశించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ నేషనల్ లైవ్ మిషన్ పథకం గురించి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు కల్పించాలని జిల్లా పశు సంవర్థక శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో నీటి సమస్య తలెత్తకుండా ముందే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పథకాల అమలుకు సంబంధించి ఎంపీ నిర్దేశించిన విధంగా ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యవసాయానికి సంబంధించి సాయిల్ హెల్త్ కార్డ్ అనాలసిస్ నివేదికల ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పంట మార్పిడి, ఒకటే పంట కాకుండా మూడు పంటలు సాగు చేస్తే రైతుకు నష్టం ఉండదని, అలాగేపాడి పశువులను పెంచుకునేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, స్టేట్ లెవెల్ దిశా కమిటీ సభ్యులు రాజశేఖర్ రెడ్డి, చిన్న పవన్ కుమార్, జిల్లా స్థాయి దిశా కమిటీ సభ్యులు దేవనకొండ విశ్వనాథ రెడ్డి, దేవశంకర్, గుండాల సురేంద్రనాథ్, కమ్మరి రాధ, , హౌసింగ్ పీడీ చిరంజీవి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆర్ అండ్ బిఎస్‌ఈ మహేశ్వర రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, ఐసిడిఎస్ పిడి విజయ, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, సిపిఓ భారతి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో ఫ్రీ టికెట్‌తో ప్రయాణించిన నారా భువనేశ్వరి

- కుప్పం పర్యటనలో ప్రజల వినతులు స్వీకరణ-జలహారతిలో పాల్గొనడం
- ఉచిత బస్సు సేవలపై ప్రయాణికుల అభిప్రాయాలు తెలుసుకున్న భువనేశ్వరి
- కుప్పం అభివృద్ధిలో చంద్రబాబు పాత్రను అభినందించిన వ్యాఖ్యలు





మన గళం, కుప్పం : ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి శుక్రవారం కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆర్టీసీ బస్సులో ఫ్రీ టికెట్‌పై ప్రయాణించి ప్రజల దృష్టిని ఆకర్షించారు. శాంతిపురం నివాసం నుంచి తుమ్మిసి వరకు ఆమె సాధారణ ప్రయాణికురాలిగా బస్సులో ప్రయాణించగా, ఆధార్ కార్డు చూపించి ఉచిత టికెట్ పొందారు. శాంతిపురం మండలం శివపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో స్థానికుల నుంచి సమస్యలు, వినతులు స్వీకరించిన భువనేశ్వరి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తుమ్మిసి పెద్ద చెరువులో జరిగిన జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. బస్సు ప్రయాణం సందర్భంగా సహ ప్రయాణికులు, ముఖ్యంగా మహిళల తో మాట్లాడుతూ ఉచిత బస్సు సదుపాయంపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తర్వాత మాట్లాడుతూ భువనేశ్వరి, జలహారతి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ప్రత్యేకంగా అనిపించిందని పేర్కొన్నారు. కృష్ణా జలాలను కుప్పం ప్రాంతానికి తీసుకొచ్చి తాగునీరు, సాగునీటి సమస్యలను పరిష్కరించిన చంద్రబాబు కృషిని ఆమె ప్రశంసించారు. కుప్పంలో 23 వేల కోట్ల పెట్టుబడులతో ఏడు పరిశ్రమలు ఏర్పాటైందనీ, అందులో మూడు పరిశ్రమలను మహిళల అభివృద్ధికి కేటాయించడం ఈ ప్రాంతానికి కొత్త అవకాశాలు తీసుకువచ్చిందని గుర్తుచేశారు. కుప్పం ప్రజల ఆశీస్సులు చంద్రబాబుపై ఎల్లప్పుడూ ఉండాలని ఆమె ఆకాంక్షించారు. రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా భువనేశ్వరి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సామగుట్టపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విలువల బడి కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు, పరమసముద్రం కేజీబీవీలో విద్యార్థులతో ముచ్చటించి వారికి మధ్యాహ్న భోజనంలో తోడయ్యారు. పర్యటన ముగింపు సమయంలో మార్గమధ్యంలో ఒక చిన్న దుకాణం వద్ద టీ తాగి, బిస్కెట్లు తింటూ స్థానికులతో సరదాగా మాట్లాడారు.

# అరటి రైతుల కష్టాలపై వైఎస్ షర్మిల ఆవేదన

మన గళం, అమరావతి : రాష్ట్రంలో అరటి రైతులు ఎదుర్కొంటున్న దారుణ పరిస్థితులపై వైఎస్ షర్మిల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సిరులు కురిపించే పంటగా ఉన్న అరటి నేడు రైతులకు నష్టాల గుంతగా మారిందని ఆమె పేర్కొన్నారు. టన్నుకు రూ.28 వేల నుంచి రూ.1,000కు పడిపోయిన ధరలపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆమె మండిపడ్డారు. అరటి గెలలను పశువుల మేతగా పడేయాల్సిన స్థితి రాకూడదని, ఇది రైతు సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని షర్మిల విమర్శించారు. ఉద్యానవన శాఖ స్పందిం చకపోవడం, ధరల పతనంపై సమీక్ష లేకపోవడం దారుణమని పేర్కొన్నారు. లక్షల్లో పెట్టుబడి పెట్టి, చివరకు వేలల్లో కూడా ఆదాయం రాకపోవడం రైతు కుటుంబాలను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గల్ఫ్, యూరప్ దేశాలకు అరటి ఎగుమతులు ఎందుకు తగ్గాయో వెంటనే సమీక్షించాలని షర్మిల డిమాండ్ చేశారు. ఎగుమతులు నిలిచిపోవడం వల్ల స్థానిక మార్కెట్లలో ధరలు కుప్పకూలిపోయాయని, దీనిపై ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె చెప్పింది. రైతుల నష్టాలను తగ్గించేందుకు అత్యవసరంగా ఎగుమతులు ప్రారంభించాలంటూ ఆమె విజ్ఞప్తి చేశారు. రైతులకు టన్నుకు కనీసం రూ.25 వేలు గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వైఎస్ షర్మిల కోరారు. కూటమి ప్రభుత్వం రైతుల ఆక్రందన వినడానికే సిద్ధంగా లేదని ఆమె ఆరోపించారు. రైతు సంక్షేమంపై మాటలు మాత్రమే కాక, ఆచరణాత్మక చర్యలు తీసుకునే సమయం ఇదేనని ఆమె హెచ్చరించారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# గుండ్రేవుల రిజర్వాయర్ పై దృష్టి సారించండి



– జనతా ఫౌండేషన్ అధినేత కొత్తూరు సత్యం

మనగళం, కర్నూలు సిటీ : రాయలసీమ ప్రజల భవిష్యత్తుకు అత్యంత కీలకమైన గుండ్రేవుల రిజర్వాయర్ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు నాయుడు దృష్టి సారించాలని జనతా ఫౌండేషన్ అధినేత, రాయలసీమ రాష్ట్ర ఉద్యమ నాయకుడు కొత్తూరు సత్యనారాయణ గుప్తా డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు, పెట్టుబడుల కోసం ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధ అభినందనీయమని, అయితే రాయలసీమలో నీటి వనరుల అభివృద్ధి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గత ఎన్నికల సందర్భంగా గుండ్రేవుల రిజర్వాయర్ పనులు చేపడతామని, సీమ ప్రజల కోరిక నెరవేరుస్తానని కూటమి పెద్దలు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆనాడు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఈ రిజర్వాయర్ కు శంకుస్థాపన చేశారని, పనులు చేపట్టడంలో జరుగుతున్న జాప్యాన్నినివారించాలని కోరుతూ లేఖ పంపించడం జరిగిందన్నారు. సుమారు 20 టీఎంసీ నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం ఉన్న ఈ ప్రాజెక్టు ప్రతి ఏడాది వృథా అవుతున్న వర్షపునీటిని నిల్వ చేయడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ రిజర్వాయర్ పూర్తి అయితే తాగు, సాగునీటి అవసరాలు తీరుతాయని చెప్పారు. రాయలసీమ ప్రజలకు నిలకడైన భద్రతను ఇచ్చే ప్రాజెక్టు అని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టును ప్రధానంగా పరిగణించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ ప్రాంత ప్రజలు ఆత్రుతతో ఎదురు చూస్తున్నారని రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయగల నాయకత్వం ఉందన్న భావన ప్రజల్లో ఉందని, సీఎం ప్రత్యేక దృష్టి సారించి గుండ్రేవుల రిజర్వాయర్ ను పూర్తి చేయించాలని కోరారు

# మత్స్యకారులను ప్రోత్సహిస్తాం.. ఎమ్మెల్యే బివి



ప్రపంచ మత్స్య దినోత్సవ సందర్భంగా మన చెరువు మన చేప...కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గాజులదిన్నె మత్స్య సహకార సంఘ ఆధ్వర్యంలో... బి వి జయ నాగేశ్వర రెడ్డి 20 లక్షల చేప పిల్లలను గాజులదిన్నె ప్రాజెక్టు నందు వదిలారు. అనంతరం మత్స్య రైతుల ఉత్పత్తిదారుల సంఘంకు కొత్త కార్యాలయం నిర్మాణం కోసం 2.5 లక్షల రూపాయలు ప్రభుత్వ నిధులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ డీడీ, %ఖువ%, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్, ఫిషరీస్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు సభ్యులు, మత్స్యకారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకు ఉద్యమిద్దాం




మనగళం, కర్నూలు సిటీ : సమాజంలో రోజురోజుకు హరించకపోతున్న మహిళల హక్కుల సాధనకు ఉద్యమిద్దామని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావని పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు స్థానిక సీఆర్ భవన్ నందు ఏపీ మహిళా సమాఖ్య నగర కౌన్సిల్ సమావేశం నగర కార్యదర్శి భారతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గిడ్డమ్మ శ్రావణి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం సనాతన ధర్మం ముసుగులో మహిళలను వంటింటికి బానిసలు చేయాలని చూస్తుందని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వైసీపీ ప్రభుత్వంలో 30 వేల మంది మిస్సింగ్ అయ్యారని ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇచ్చి అధికారం చేపట్టి రెండేళ్లయిన వారి జాడ ఎందుకు కనిపెట్టలేకపోయారని ప్రశ్నించారు. 45 సంవత్సరాల దాటిన ప్రతి మహిళకి నెలకి 1,500 రూపాయలు ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చకుండా మహిళలను మభ్యపెడుతుందన్నారు. కార్యక్రమంలో నగర నాయకురాళ్లు రేణుక, పావని, విజయ, కోటమ్మ, సోఫియా, ఆశా బేగం, సులోచనమ్మ, ధనలక్ష్మి, నాగేశ్వరమ్మ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆన్ లైన్ భద్రతపై అవగాహన సదస్సు






మనగళం, కర్నూలు సిటీ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ ఆఫ్ ఇండియా(సీఐఎఫ్) సహకారంతో జిల్లా న్యాయ సేవా సదన్ లో శుక్రవారం పిల్లల ఆన్లైన్ భద్రతాపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సును జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి మాట్లాడుతూ సమాజంలో ఆన్ లైన్ లలో పిల్లలపై అనేక రకాలుగా లైంగిక దోపిడీ లు జరుచున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని ఎదుర్కొని పిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. కర్నూలు సైబర్ క్రైమ్ సీఐ వేణుగోపాల్ రెడ్డి ఆన్లైన్లో జరిగే మోసాల ను గురించి వాటిని ఎలా ఎదుర్కోవాలి అని వివరించారు. బెంగళూరు నుంచి వచ్చిన శుభ్రత్ కుమార్ సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ పిల్లలపై ఆన్లైన్ లో జరిగే లైంగిక దోపిడీ తీరు, ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలను చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, జూవేనేల్ జస్టిస్ బోర్డు మెంబర్స్, చిల్డ్రన్స్ వెల్ఫేర్, రెవెన్యూ, పోలీస్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హెడ్ మాస్టర్లకు, ఎంఈఓ లకు వివరించారు. కార్యక్రమంలో శాశ్వతంలో లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, కర్నూలు న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడు హరినాథ్ చౌదరి, కోఆర్డినేటర్ ఆఫ్ చిల్డ్రన్స్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ కే. వి. కొండప్ప, కర్నూలు, నంద్యాల, కోడుమూరు ఐసిడిఎస్ సిడిపిఓలు, పోలీస్ ఆఫీసర్స్, గవర్నమెంట్ బాయ్స్ అబ్జర్వేషన్ హోమ్ సూపరింటెండెంట్ హుస్సేన్ బాషా, డిపిఓ దివాకర్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శివరాం, సిడబ్ల్యుసి చైర్మన్ జుబేదా బేగం, కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, దిశ సీఐ రామా నాయుడు, బచ్పన్ బచావో చిల్డ్రన్స్ ఎన్జీవో మౌనిక, లీగల్ కమిటీ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, స్కూల్ హెడ్మాస్టర్లు, మండల విద్యాధికారులు, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు చెకుముకి సంబరాలు

మనగళం, కర్నూలు సిటీ : జనవిజ్ఞాన వేదిక జిల్లా చెకుముకి సంబరాలు 23 నవంబ ఆదివారం సుంకేసుల రోడ్డు నందు గల సిస్టర్ స్కానిలాస్ ఇంగ్లీష్ స్కూల్ నందు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్ తెలిపారు. చెకుముకి సంబరాల్లో జిల్లా వ్యాప్తంగా 50 టీములు వివిధ మండలాల నుండి పాల్గొంటున్నట్లు తెలియజేశారు. ఎంపికైన పాఠశాలల విద్యార్థులందరూ పాల్గొనాలని సూచించారు.విద్యార్థులందూ శాస్త్రీయ అవగాహన పెంచడానికి తాము నేర్చుకున్న అంశాలను ప్రయోగపూర్వకంగా నిర్ధారించుకోవటానికి ఈ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు పేదలకు అందించాలి

– ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలి – కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కర్నూలు ఎంపీ, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశా) కమిటీ చైర్మన్ బస్తిపాటి నాగరాజు సూచించారు. కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో బస్తిపాటి నాగరాజు అధ్యక్షతన దిశా సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా ఆయన జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతి, ప్రజా సమస్యల పరిష్కారం పై అధికారులతో చర్చించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రావాల్సిన నిధులు ఏ విధంగా తీసుకురావాలన్న దాని పై కమిటీ ద్వారా చర్చించడం జరిగిందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. కేంద్రం నుంచి ఏ ఏ శాఖలకు నిధులు అవసరమో నివేదిక ను తయారు చేసి తనకు ఇస్తే నిధులు రప్పించేందుకు కృషి చేస్తానన్న ఎంపీ ...ఇక జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడానికి అందరు సమష్టిగా పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ పాపి రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి, స్టేట్, డిస్ట్రిక్ట్ లెవెల్ దిశా కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నిర్మాణ వ్యర్థాలను నగరపాలకకే అప్పగించండి

– నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరంలో నిర్మాణ రంగంలో ఉత్పత్తి అయ్యే గృహ, భవన, మరమ్మత్తు వ్యర్థాలను తప్పనిసరిగా నగరపాలక సంస్థ వాహనాలకే అప్పగించాలని కమిషనర్ పి.విశ్వనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలను పారబోసి నగరాన్ని అపరిశుభ్రంగా మార్చే చర్యలను ఎవ్వరూ చేయొద్దని స్పష్టం చేశారు. నగరంలో కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఆగస్టు 1 నుండి నిర్మాణ వ్యర్థాల నిర్వహణకు కొత్త విధానాన్ని అమలు చేస్తున్నామని, ఈ విధానానికి ప్రజల్లో విశేష స్పందన లభిస్తున్నదని తెలిపారు. ఇప్పటి వరకు 250కిపైగా ట్రాక్టర్ల ద్వారా నిర్మాణ వ్యర్థాలను సేకరించి రీసైక్లింగ్ ప్రక్రియకు పంపించినట్లు పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 6 నుండి 9 గంటల వరకు, మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 4 గంటల వరకు రెండు ట్రాక్టర్లతో వరుసగా సేకరణ చేపడుతున్నామని తెలిపారు. ఒక్కో ట్రాక్టర్‌కు కేవలం రూ.500 రవాణా చార్జీ మాత్రమే యజమానులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రజలు 7422992299 నెంబర్‌కు కాల్ చేసి నిర్మాణ రంగ వ్యర్థాలను తప్పనిసరిగా నగరపాలక సంస్థకే అప్పగించాలని కోరారు. సేకరించిన వ్యర్థాలను జొహరపురం డంప్‌యార్డు వద్దనున్న సి %ఆ% డి వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌కు తరలించి రీసైక్లింగ్‌కు వినియోగిస్తున్నామని తెలిపారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



మనగళం, కర్నూలు సిటీ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ నాయకులు డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఆర్ఎంపీ గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ వినతి పత్రం అందజేసి ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్ విద్యార్థుల సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ మాట్లాడుతూ ఎస్సీ, బీసీ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, మరుగుదొడ్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశఆరు. మధ్యాహ్న నాణ్యత లేని భోజనం విద్యార్థులకు అందిస్తున్నారని ఆరోపించారు. తాగునీటి వసతి కల్పించాలని, మరుగుదొడ్ల నిర్మాణము చేపట్టాలన్నారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు అస్లాం,ధనుష్, నాయకులు మా భాష, మహేష్, జయరాజ్, అక్రమ్, రాజు, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్పీల సమస్యలు పరిష్కరించాలి

మనగళం, కలెక్టరేట్ : ఏపీ మెప్మా ఆర్ పి ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్పీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షురాలు రుద్రమ్మ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమములో సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ ఉమాదేవి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు, నగర కార్యదర్శి ఆర్ నరసింహులు, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కె అరుణ ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. ఆర్పీలకు కనీస వేతనం 26000 ఇవ్వాలని, పెండింగ్ జీతాలు విడుదల చేయాలని, మహిళా మార్ట్ కోసం గ్రూపు సభ్యుల చెల్లించిన 65 లక్షల రూపాయలు గ్రూపు సభ్యులకు తిరిగి చెల్లించాలని, రాజకీయ నాయకుల జోక్యం నివారించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రియాజ్ బాషా, ఆర్పీల సంఘం జిల్లా ట్రెజరర్ సుజాత, ప్రసాద్, కన్యక నాగేశ్వరి, సంధ్యారాణి, మంజుల, శ్రీదేవి, సుజాత, బి.జ్యోతి, రాజేశ్వరి, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# కోడుమూరు పట్టణంలో స్థానిక కోటవీధిలోని కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



మన గళం కోడుమూరు: కోడుమూరు పట్టణంలో స్థానిక కోటవీధిలోని కోటి సంతకాల సేకరణలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ మెడికల్ కాలేజీ ను ప్రైవేటీకరణ చేయవద్దంటూ ప్రజల అభిప్రాయ సేకరణలో భాగంగా కోటవీధులు. డోర్ డోర్ కి వెళ్లి సంతకాల సేకరణ చేయడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్నారు మండల జడ్పీటీసీ రఘునాథ్ రెడ్డి గారు, కోడుమూరు మండల కన్వీనర్ రమేష్ నాయుడు, కృష్ణారెడ్డి గారు, వార్డ్ నెంబర్ హనుమంతు, బుజ్జి రెడ్డి, మాసూమ్ భాష, భూషణ్ రెడ్డి పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




మనగళం, నంద్యాల : జిల్లాలోని మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేకతలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా మత్స్యశాఖ వారి ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... జిల్లాలో ఉన్న మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. నంద్యాల వ్యవసాయ అనుబంధ శాఖలపైన ఆధారపడిన జిల్లా మన జిల్లాలో ఎక్కువగా హార్టికల్చర్, లైవ్ స్టాకు, అగ్రికల్చర్ తర్వాత ఆక్వారంగం ద్వారా జిల్లాకు జిడిపి ఎక్కువగా వస్తుందన్నారు. జిల్లాలో 65వేల మెట్రిక్ టన్నులు చాపల ఉత్పత్తి ఉందన్నారు. ఈ ఏడాది 80 వేల మెట్రిక్ టన్నులకు పెంచాలన్న ఆలోచనతో జిల్లా యంత్రాంగం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. జిల్లాలో 330 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉన్నాయని, కానీ 110 ట్యాంకులలోనే చేపల పెంపకం జరుగుతోందని చేపల పెంపకం రిజర్వాయర్లు చెరువుల ద్వారా పెంచితే మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి పెరిగి జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఆ దిశగా చెరువులలో మరింత చేపల పెంపకం చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న ఫిష్ నర్సరీస్ ని అభివృద్ధి చేయడం జరిగిందని వచ్చే సంవత్సరానికి మరింత అభివృద్ధి చేసి జిల్లాకు కావలసిన చేపపిల్ల ఉత్పత్తిని మన జిల్లాలోనే జరిగి మత్స్యకారులందరికీ అందించడం జరుగుతుందన్నారు. మత్స్యకారులు సొసైటీలో సభ్యత్వం కావాలంటే ఐదు స్కిల్స్ ఉండాలని, ఈ ఐదు స్కిల్స్ కు సంబంధించిన శిక్షణ కూడా ఫిసిరిస్ డిపార్ట్మెంట్ ద్వారా అందించి ఎక్కువ మందికి జీవనోపాధి కల్పించి వారి జీవితాలలో వెలుగులు నింపడం జరుగుతుందన్నారు. ఈ విధంగా జిల్లా యంత్రాంగం తరఫునుంచి అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరైన విద్యావంతులు ఉండాలని, ప్రతి కుటుంబం ఉన్నత జీవన ప్రమాణాలతో గడపాలనుకుంటే మన కులవృత్తినే మన సంప్రదాయ వృత్తి అనుకొని ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు. మన కులవృత్తులను పాటిస్తూనే మన పిల్లలను చదువు వైపు ప్రేరేపించాలన్నారు. ప్రతి కుటుంబంలో ఒకరైనా చదువుకున్న వ్యక్తి ఉంటే ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెంది ఆ కుటుంబం యొక్క రూపురేఖలు మారుతాయన్నారు. మత్స్యకారుల కోరిక మేరకు జిల్లాలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కోస్టల్ వారికి ఇచ్చిన బెనిఫిట్స్ అన్ని కూడా మన జిల్లాలో ఇచ్చేందుకు ఇక్కడి పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 50 సంవత్సరాలు పూర్తయిన మత్స్యకారులకు పెన్షన్లు ఇచ్చేందుకు ప్రభుత్వ నియమ నిబంధనలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. చేపల్లో ఉన్నటువంటి ఆరోగ్యకరమైన ప్రోటీన్లు ఎక్కడ దొరకవన్నారు. మనుషుల్లో తెలివితేటలు, పిల్లల మెదడు చురుకుగా పనిచేయాలంటే, ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ చేపలు తినాలన్నారు.

# 24వ తేదీ నుంచి 'మీకోసం రైతన్న'

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



మనగళం, నంద్యాల: రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న 'మీకోసం రైతన్న' కార్యక్రమాన్ని ఈనెల 24వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రైతులకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్ సాంకేతికతల వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్ అవకాశాలు, ప్రభుత్వ మద్దతు వంటి ఐదు కీలక అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అధికారుల బృందాలు గ్రామాల్లోని రైతులను ప్రత్యక్షంగా సందర్శించి రోజుకు 30 మంది రైతులకు ముఖ్యమంత్రి సందేశలేఖను చదివి వినిపించడం, ఆయా పథకాలపై కరపత్రాలు అందించడం, రైతుల ఫోటోలను అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ యాప్‌లో అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 24 నుండి 29 వరకు కొనసాగి, అనంతరం రైతుల సమస్యలను సేకరించి డిసెంబర్ 3న రైతుసేవా కేంద్రాల్లో వర్క్‌షాప్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో వాటర్ యూజర్స్ అసోసియేషన్లు, ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత శాఖ అధికారులు పాల్గొంటారని, వర్క్‌షాప్ ద్వారా లభించిన ఫీడ్బ్యాక్‌ను ప్రభుత్వానికి పంపనున్నామని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఈ సీజన్‌కి మొత్తం 7.56 లక్షల ఎకరాల్లో పంటల నమోదు జరిగిందని కలెక్టర్ తెలిపారు. వరి సాధారణ విస్తీర్ణం 65,255 హెక్టార్లు కాగా, ఈ సంవత్సరం 92,313 హెక్టార్లలో సాగు జరగగా, మొక్కజొన్న సాధారణ విస్తీర్ణం 50,515 హెక్టార్లకు బదులు 96,677 హెక్టార్లలో సాగు జరిగిందన్నారు. కంది పంటలో కూడా 36,243 హెక్టార్ల సాధారణ విస్తీర్ణంతో పోలిస్తే 47,035 హెక్టార్లలో సాగు జరిగింది. మొత్తం మీద గత సంవత్సరం కంటే 66,472 హెక్టార్ల అదనపు విస్తీర్ణంలో పంటలు సాగు చేయబడినట్లు వెల్లడించారు. దీంతో ఉత్పత్తి పెరిగి వరి 6 లక్షల మెట్రిక్ టన్నులు, మొక్కజొన్న 6 లక్షల మెట్రిక్ టన్నుల మేర లభించడంతో జిల్లా జీవీఏ కూడా గణనీయంగా పెరిగిందని కలెక్టర్ తెలిపారు.

# పచ్చదనం పరిశుభ్రత "వన్ బిన్ వన్ బ్యాగ్ కాన్సెప్ట్ లో చెత్త సేకరణ అవగాహన కల్పించిన అధికారులు





మన గళం కోడుమూరు : ఈరోజు ప్రత్యేకంగా "పచ్చదనం పరిశుభ్రత " థీమ్ మీద మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్నటువంటి గ్రీన్ అంబాసిడర్స్ ని కోడుమూరు మండల కేంద్రం నందు విజువల్లి క్లిన్ నెరవేర విధంగా 63 మంది గ్రీన్ అంబాసిడర్ ను 5 టీంలుగా వీధులలో పంపించి ఒక్కొక్క వీధిలో ఒక టీం శుభ్రం చేసే విధంగా ఇంటింటి చెత్త సేకరణ వీధుల శుభ్రత చేసి వారికి ట్రైనింగ్ రూపంలో ప్రాక్టికల్స్ రూపంలో చేసే విధంగా అవగాహన కల్పించి షెడ్డు నందు శిక్షణ ఇచ్చి వారు ప్రతి గ్రామంలో కూడా ఇంటింటి చెత్త సేకరణ మిక్స్ వేస్ట్ తీసుకోకుండా తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా హౌస్హోల్డ్స్ నుంచి సేకరించే విధంగా అవగాహన కల్పించి వీరితోపాటు సిఆర్పి లు కూడా ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి హౌసోల్డ్ ఓనర్ కూడా తడి చెత్తను డబ్బాలో పొడి చేతను ఒక కవర్లో అనగా వన్ బిన్ వన్ బ్యాగ్ కాన్సెప్ట్ లో చిత్త సేకరణ చేసే విధంగా అవగాహన కల్పిస్తూ ప్రతి హౌసోడ్స్ లో కూడా ఐవీఆర్ఎస్ కు సంబంధించినటువంటి అవగాహన కూడా కల్పించవలసిందిగా సీఆర్పీలకు అదే విధంగా గ్రీన్ అంబాసిడర్స్ కి పంచాయతీ సెక్రెటరీ షెడ్ నందు ఒకరోజు శిక్షణ కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు మరియు సిఆర్పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధం కృష్ణవేణి ఆధ్వర్యంలో కాపునాడు కమిటీకి ముందస్తు సమావేశం...!



మన గళం మార్కాపురం : కాపునాడు మార్కాపురం నియోజకవర్గంలో నూతన కమిటీ సభ్యుల ఎంపికపై ముందస్తు సమావేశం నిర్వహించి, కాపులను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో కాపునాడు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సిద్ధం కృష్ణవేణి నేతృత్వంలో మార్కాపురం లో నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కమిటీ సభ్యుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు, గ్రామస్థాయిలో కాపునాడు మరింత బలోపేతానికి చేయడానికి సూచనలు, అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా సిద్ధం కృష్ణవేణి మాట్లాడుతూ కాపునాడు సిద్ధాంతాలను ప్రజల్లో విస్తరించడం, ప్రతి కాపులను ప్రజాసేవలో ముందుండేలా తీర్చిదిద్దటం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. త్వరలోనే కొత్త కమిటీలను ప్రకటించి, కాపు నాడు మరింత శక్తివంతంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. కాపునాడులో కొత్త సభ్యుల చేరిక, యువతకు అవకాశాలు, మహిళల భాగస్వామ్యం పెంపు వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించాం. పార్టీ అభివృద్ధి దిశగా అందరం కలిసి పని చేస్తామని నాయకులు, కార్యకర్తలు హామీ ఇచ్చారు. ఈనెల 30న చలో విజయవాడ కాపునాడు స్వర్ణోత్సవ సభ నూతన మహిళ కమిటీలను నియామకంలో భాగంగా మార్కాపురం నియోజకవర్గ కాపునాడు అధ్యక్షురాలు శ్రీమతి బాసు కృష్ణవేణి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శిగా శ్రీమతి మర్రి ఝాన్సీ రాణి, ఉపాధ్యక్షులుగా శ్రీమతి పుట్టా లక్ష్మి మరియు శ్రీమతి తాడి లక్ష్మీదేవి, సహ కార్యదర్శులుగా శ్రీమతి మద్దెల లక్ష్మీదేవి మరియు శ్రీమతి కాలంగి రేణుకా దేవి, ప్రచార కార్యదర్శులుగా శ్రీమతి రెడ్డిపల్లి సుబ్బులు మరియు శ్రీమతి తుమ్మలపల్లి సునీత, కన్వీనర్లుగా శ్రీమతి బాదినేని స్వాతి, బోడ స్వప్న కాపునాడు మహిళా కార్యవర్గ సభ్యులుగా మీనా భారతి, లావణ్య, స్వప్న, శైలజ, రమాదేవి, కృష్ణవేణి, వసుంధర, సుబ్బమ్మ, వెంకటరత్నమ్మ, ఉషారాణి, లక్ష్మీదేవి, శిరీష, సుబ్బులు, లక్ష్మీ కుమారి, సుబ్బమ్మ, సుజాత, రమాదేవి, లక్ష్మి, తదితరులను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రకాశం జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ పోగులు మల్లికార్జున రావు మరియు ప్రకాశం జిల్లా జనరల్ సెక్రెటరీ దాసరి పిచ్చయ్య ప్రకాశం జిల్లా కాపు సీనియర్ నాయకులు చెన్ను రఘురాం మూర్తి, పిండికూరి కోటేశ్వరరావు, ప్రకాశం జిల్లా కాపునాడు ఉపాధ్యక్షులు చెంగల శెట్టి సుధాకర్ బాబు, జిల్లా జాయింట్ సెక్రెటరీ గారా నారాయణ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహ శెట్టి విజయ్ నాయుడు, మార్కాపురం నియోజకవర్గ కాపు సీనియర్ నాయకులు శ్రీ నరసింహారావు, మార్కాపురం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ పివీ కృష్ణారావు మార్కాపురం నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బ్రహ్మానాయుడు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


# దొంగిలించిన మొబైల్ ను చేదించిన పోలీసులు




మన గళండోన్ పట్టణంలోని రైల్వే గేట్ల వద్ద ఓ వ్యక్తి మొబైల్ ను దొంగలించారు. డీఎస్పీ కార్యాలయంలోనే కమాండ్ కంట్రోల్ సిస్టంరాలను పరిశీలించిన పోలీసులు అనుమానితులను గుర్తించారు. వెంటనే స్పందించి, మొబైల్ ను చేసి దొంగలను పట్టుకున్నారు. డిఎస్పి శ్రీనివాసులు చేతుల మీదుగా బాధితుడికి మొబైల్ ను డిఎస్పి చేతుల మీదుగా అందజేశారు. ఇలాంటి సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డిఎస్పి శ్రీనివాసులు ప్రజలకు తెలియజేశారు.

# భక్త మార్కండేయ శివాలయంలో అన్నదాన కార్యక్రమం లలితా దేవి అమ్మవారికి ఒడి బియ్యం కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహణ.

మన గలం బ్రహ్మగిరి,:-గ్రామంలో భక్త మార్కండేయ శివాలయంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం మరియు లలితా దేవి అమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది అయ్యప్ప దీక్ష ధరించిన స్థానిక అయ్యప్ప స్వాములు శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనార్థం వెళుతున్న యాత్రికులు మరియు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు కార్యక్రమానికి ముందుగా ఆలయంలో భక్త మార్కండేయ స్వామి మరియు లలితా దేవి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు పాల్గొని ప్రసాదం స్వీకరించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో భాగంగా భక్తులకు భోజనం వడ్డించారు ఈ కార్యక్రమం నిర్వహణలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నామని సునీందర్ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు కృషిచేసి విజయవంతం చేశారు భక్తుల సేవలో భాగంగా నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది






# సంపాదకీయం

జాతీయ దత్తత దినోత్సవం: పిల్లల భవిష్యత్తుకు కొత్త వెలుగులు

జాతీయ దత్తత దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్‌లో ప్రత్యేక ప్రాధాన్యంతో పాటించబడుతుంది. ఈ రోజు సమాజంలో దత్తత పై ఉన్న అపోహలను తొలగిస్తూ, బాధ్యతాయుతమైన దత్తత ప్రక్రియలను ప్రోత్సహించడానికి ఒక వేదికగా నిలుస్తుంది. అనాథలు, నిరాధారులు, కుటుంబ ప్రేమ కోల్పోయిన వేలాది మంది పిల్లలకు దత్తత రూపంలో ఒక కొత్త ఆశ అందించాలంటే సమాజంలో అవగాహన అవశ్యకమవుతుంది.

మన దేశంలో దత్తతపై అవగాహన పెరుగుతున్నప్పటికీ ఇంకా చాలామంది దత్తతను ఒక క్లిష్టమైన నిర్ణయంగా భావిస్తున్నారు. చట్టపరమైన ప్రక్రియలు, పత్రాల వ్యవహారం, సామాజిక ఒత్తిడి వంటి అంశాలు ప్రజలను వెనకడుగు వేయిస్తాయి. అయితే ఆధునిక దత్తత విధానాల్లో పారదర్శకత పెరగడంతో ప్రజలు దత్తతను కుటుంబ నిర్మాణంలో భాగంగా ఆలోచించడం ప్రారంభించారు.

పిల్లలు కుటుంబ ప్రేమను పొందాలనే తపన మనసును కదిలించే అంశం. దత్తత ద్వారా ఒక పిల్లవాడి భవిష్యత్తు శాశ్వతంగా మారుతుంది. కోల్పోయిన భద్రతను తిరిగి పొందే అవకాశం లభిస్తుంది. దత్తత కుటుంబాలకు కూడా ప్రేమతో నిండిన కొత్త ప్రయాణం మొదలవుతుంది. ఈ పరస్పర బంధాన్ని సమాజం సరైన రీతిలో అర్థం చేసుకోవాలి.

దత్తతకు సంబంధించిన చట్టాలు, విధానాలు క్రమంగా మారుతున్నాయి. సెంట్రల్ అడాప్షన్ రెసోర్స్ అథారిటీ వ్యవస్థ ద్వారా దేశవ్యాప్తంగా దత్తత ప్రక్రియలు సులభతరం అయ్యాయి. అయినప్పటికీ ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లోపం, అపోహలు, పేదరికం వంటి కారణాల వల్ల అనాథాశ్రమాలు పిల్లలతో నిండి ఉంటాయి. అక్కడికే అవగాహన కార్యక్రమాలు అత్యవసరం.

అంతర్జాతీయ దత్తత విషయమై కూడా స్పష్టమైన విధానాలు ఏర్పడుతున్నాయి. అయితే, పిల్లలు తమ స్వదేశంలోనే ప్రేమతో పెరగడం ముఖ్యమనే భావన మరింత ప్రాధాన్యం పొందుతోంది. అందుకే దేశీయ దత్తతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. న్యాయపరమైన కఠినత పిల్లలను రక్షించడానికి అవసరం కానీ ప్రాసెస్ మరింత వేగంగా, సునాయాసంగా ఉండాలి.

దత్తతపై అత్యంత పెద్ద అడ్డంకి సామాజిక దృష్టి. దత్తత తీసుకున్న పిల్లలపై వివక్ష చూపించడం, కుటుంబంలో వారిని రెండో స్థాయికి పెట్టడం వంటి అభిప్రాయాలు ఇంకా కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తాయి. ఈ దుష్ప్రవర్తనలు పిల్లల మనసుకు గాయాలు చేస్తాయి. కుటుంబం అనేది రక్తసంబంధాల కంటే ప్రేమతో నిలబడే ఆశ్రయం అని సమాజం గుర్తించుకోవాలి.

ఇతర వైపు, దత్తతకు ముందుగా తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వడం ఎంతో అవసరం. పిల్లల భావోద్వేగ అభివృద్ధి, వారి గత అనుభవాలు, కనీస అవసరాలు వంటి అంశాలపై అవగాహన పెంచడం ద్వారా కుటుంబంలో బంధం మరింత బలపడుతుంది. బాధ్యతాయుతమైన తల్లిదండ్రులు కలిగితేనే దత్తత నిజమైన విజయంగా నిలుస్తుంది.

ప్రభుత్వ స్థాయిలో కూడా దత్తతపై ప్రచారం పెరగాలి. అనాథాశ్రమాల్లో పిల్లలకు మాత్రమే కాదు, దత్తత కోరుకునే కుటుంబాలకు కూడా పూర్తి సమాచారాన్ని అందించే హెల్ప్‌డెస్కులు, మార్గదర్శక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. విద్యా సంస్థల ద్వారా, మీడియా ద్వారా అవగాహన విస్తరించాలి.

జాతీయ దత్తత దినోత్సవం మనకు ఒక బాధ్యతను గుర్తు చేయాలి ప్రతి పిల్లవాడు ప్రేమతో పెరగడానికి అర్హుడు. ఈ ప్రపంచంలో ఎవరు ఒంటరిగా పుట్టలేదు, ఎవరు ఒంటరిగా ఉండకూడదు కూడా. జీవితం నడిపే ప్రేమ, బాధ్యత, భద్రతలను అందించే కుటుంబాలు ఎంత ఎక్కువైతే, సమాజం అంత మంచిదవుతుంది.

ప్రతి సంవత్సరం ఈ దత్తత దినోత్సవం సందర్భంగా కనీసం ఒక కుటుంబం దత్తత గురించి ఆలోచించేందుకు ప్రేరణ పొందితే, ఒక పిల్లవాడి జీవితం మారుతుంది. సమాజం బాధ్యతను అర్థం చేసుకుని ముందుకు వస్తే, మన దేశంలో ఒక్కరూ నిరాధారులుగా మిగిలిపోని రోజు చాలా దూరంలో ఉండదు.

# గోపూజతో ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు





మనగళం, వెలుగోడు : విద్య అంటే కేవలం చదువే కాదని, ఏది తెలుసుకుంటే ఇహపరాలకు సుఖ శాంతులను కలిగిస్తుందో అదే నిజమైన విద్యఅని తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కళ్ళు నిర్ల శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో వెలుగోడు పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు శు క్రవారం గోపూజతో ముగిశాయి. కుంకుమార్చన కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడు రోజులపాటు శ్రీనివాస రామానుజ దాసు, నిత్యతృప్తదాస్ చేసిన భాగవత పురాణం భక్తులను ఎంతగానో అలరించినది. కార్యక్రమంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు లాలం సుధాకర్, ఉపాధ్యక్షులు ఎల్. జనార్ధన్, గౌరవాధ్యక్షులు జూటూరు నాగపుల్లయ్య, సభ్యులు సంజీవరాయుడు, శ్రీనివాసులు, ధర్మప్రచారమండలి సభ్యులు ఉదారు రామలింగేశ్వర రెడ్డి, అర్చకులు తిరుపాలయ్య, మహిళామండలి సభ్యులు లాలం మాధవి, తల్లం అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి పత్రిక నాపై రాసే అసత్య కథనాలను సహించను ఎమ్మెల్యే కోట్ల






మన గళండోన్ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఈరోజు శుక్రవారం ప్రజల నుండి వినతిపత్రాలను ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి స్వీకరించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవగా, తమకు ఎదురవుతున్న ముఖ్య సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా, నీటి సరఫరా లోపాలు, రోడ్ల దుస్థితి, పింఛన్ల సమస్యలు, విద్యుత్ అంతరాయాలు, ఆరోగ్య సదుపాయాల కొరత వంటి పలు అంశాలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ప్రతి వినతిని జాగ్రత్తగా విని స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే తనకు ప్రథమ కర్తవ్యమని, డోన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.పాఠశాలలు, విద్యాసంస్థల సమీపంలో ఉన్న వైన్ షాప్‌లను తక్షణమే తొలగించాల్సిన ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల భద్రత, వారి భవిష్యత్తు దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.యువతనుదారితప్పించే కార్యకలాపాలను అడ్డుకునేందుకు కఠిన నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు.డోన్ ను కర్నూలు జిల్లాలోకి విలీనం చేస్తామని స్పష్టంగా ప్రకటించారు. నేను చెప్పానంటే కచ్చితంగా చేసి చూపిస్తాను%ా% ఎవరు ఏమి చెప్పినా డోన్‌ను కర్నూలు జిల్లాలోకి తప్పకుండా కలుపుతాను అని ఎమ్మెల్యే సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు.అలాగే నాపై అసత్య కథనాలు రాస్తున్న సాక్షి దినపత్రిక ఎటువంటి ప్రచారం చేసిన మరియు దేనికైనా సిద్ధంగా ఉంటాను, ఇది మా ప్రభుత్వం అంటూసవాల్ విసిరారు.

# రైతుకి ఆర్థిక భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం

- అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాలు
- లక్షల కుటుంబాలకు వరంగా మారాయి
- ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల టిడిపి నాయకులు



నందవరం నవంబర్ 21మన గళం న్యూస్ : సూపర్ సిక్స్ సూపర్ హిట్ పథకంలో భాగంగా టిడిపి మండల కన్వీనర్ ఖాసింవలి మరియు సొసైటీ బ్యాంక్ చైర్మన్ గోపాల్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధుల ద్వారా 46.85, 838 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి ఒక్కొక్కరికి 7,000 చొప్పున్న 3,135 కోట్లు జమ చేసిన కూటమి ప్రభుత్వంని అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ద్వారా లబ్ధి చెందిన రైతులకు అండగా, అన్నదాత సుఖీభవ పథకంలో రెండో విడత డబ్బులు జమ చేసిన సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాలు మేరకు నందవరం టిడిపి కార్యాలయంలో రైతులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి రైతులతో పాలాభిషేకం చేయడం జరిగింది 2024లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి రాష్ట్రంలోని రైతాంగ సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి పెద్దపీట వేస్తు, రైతులకు భద్రత, భరోసా కల్పించడం, వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచడం, వ్యవసాయ రంగంలో స్థిరత్వాన్ని తీసుకురావడం ఏ ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యాలుగా సాగుతున్నామని పంటల దిగుబడి నుండి మార్కెటింగ్ వరకు ప్రతి దశలోనూ రైతులకు అండగా నిలబడాలనే నిబద్ధతతో ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలను చేపట్టి, ముఖ్యంగా ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత, సకాలంల చెల్లింపులు, యూరియా, ఎరువుల సరఫరా పెట్టుబడి సహాయం మరియు ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సరించింది అని...గత వైసీపీ ప్రభుత్వంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, రైతులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని తిరిగి బలోపేతం చేయడమే లక్ష్యంగా వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా మార్చడానికి, గ్రామీణ ఆర్థికబఎయిష్ట్రఎఅ వ్యవస్థను పునరుద్ధరించడానికి, మరియు రాష్ట్ర ఆహార భద్రతను పటిష్టం చేయడానికి సమగ్ర విధానాలను రూపొందించడం జరుగుతుంది అని ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని గత 18 నెలల కాలంలో రైతులకు ధాన్యం కొనుగోళ్లలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చి గత ప్రభుత్వంలో రైతులు నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితిని మార్చి, ధాన్యాన్ని గోడౌన్లలోకి తోలగానే గంటల వ్యవధిలోనే రైతులకు డబ్బులు చెల్లించే విధానాన్ని అమలు చేశాం అని... ఈ పారదర్శకమైన, వేగవంతమైన చెల్లింపు విధానం రైతుల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమ కావడానికి దోహదపడింది అని, ఈ విధానం ద్వారా, పండిన ధాన్యానికి సకాలంలో, హామీతో కూడిన ధర లభించడంతో రైతులు అద్భుతమైన ప్రయోజనం పొందుతు, సుమారు కొన్ని కోట్ల రూపాయల విలువైన ధాన్యం కొనుగోళ్లకు వర్తిస్తుంది. దీని ద్వారా లక్షల మంది రైతులు లబ్ధి పొందారు అని, గతంలో ధాన్యం అమ్మి డబ్బులు వస్తాయో లేదో అనే అగమ్యగోచర పరిస్థితి నుండి నేడు గంటల వ్యవధిలోనే డబ్బులు పొందే భద్రత రైతులకు లభించింది అని, ఈ పద్ధతి వల్ల రైతులకు ఆర్థిక స్థిరత్వాన్ని మరియు మార్కెట్ పట్ల నమ్మకాన్ని పెంచి పెట్టుబడి సహాయం మరియు సహకారం అందేల గా చర్యలు చేపట్టమని ఏడాదికి 20,000 సాయం చేస్తూ అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్నాం' అని దాని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని చర్యలు తీసుకుంటు రైతులకు ఆర్థిక భద్రత కల్పించడమే కాకుండా, వారి కష్టాలను తగ్గించేలా ప్రభుత్వం కృషి ని ఒక్కొక్క రైతు ఖాతాలో 7,000 రూపాయల చొప్పున మొత్తం 3,135 కోట్ల రూపాయలు బ్యాంకుల ద్వారా జమ చేసాం అని, " రెండో విడత ఒక్కో రైతు ఖాతాలో 7000 చొప్పు 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో 3,135 కోట్లు జమ చేసి, సూపర్ సిక్స్ సూపర్ హిట పథకాలలో భాగమేనని, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్ )తో కలిపి అమలు చేస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ఇంటింటికి... మీ వైకుంఠం జ్యోతి.

– మంత్రి లోకేష్ చేతులమీదుగా పోస్టరు విడుదల చేసిన, ఆలూరు టీడీపీ ఇంఛార్జి వైకుంఠం జ్యోతి





(ఆలూరు,మనగళం): ఆంధ్రప్రదేశ్ ఐటి మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలసిన ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వైకుంఠంజ్యోతి. అమరావతి సిఎం క్యాంపు కార్యా లయంలో విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ను కలసి ఆలూరు నియోజకవర్గంలో పలు సమస్యలు ఆయన ద్రుష్టికి తీసుకెళ్లారు. ముక్యంగా అభివృద్ధిపై రహదారులు, తాగు, సాగునీరు ప్రాజెక్ట్ లు మరియు యువతకు ఉపాధి, కల్పించాలని వైకుంఠం జ్యోతి, మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివప్రసాద్ కోరారు. మంత్రి లోకేష్ ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తాను అని సానుకూలంగా స్పందించారు. ఆలూరు నియోజకవర్గంలో ఇంటింటికి...మీ వైకుంఠం జ్యోతి, కార్యక్రమం పోస్టర్ ను ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివప్రసాద్ మరియు తనయుడు డాక్టర్ వైకుంఠం సాయి దినేష్, రెహమాన్, మరియు టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# టాటా డిజిటల్‌లో భారీగా లేఆఫ్స్




హైదరాబాద్, నవంబర్ 21: మనగళం

టాటా గ్రూప్ డిజిటల్ విభాగంలో భారీగా ఉద్యోగ కోతలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల టీసీఎస్‌లో ఉద్యోగాలు తొలగించిన విషయం ఇంకా చర్చ కొనసాగుతుండగానే, ఇప్పుడు టాటా డిజిటల్‌లోనూ లేఆఫ్స్ ప్రారంభమైనట్లు సమాచారం. ముఖ్యంగా ఈ–కామర్స్ విభాగాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రారంభించిన టాటా న్యూ ప్లాట్‌ఫామ్‌లో పునర్వ్యవస్థీకరణ చేపట్టడంతో అనేక మంది ఉద్యోగాలను కోల్పోయారు. సంస్థ పనితీరును సమీక్షించిన తరువాత, ఖర్చులను తగ్గించే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు టాటా యాజమాన్యం భావిస్తోంది. అవసరానికి మించిన సిబ్బందిని తగ్గించి, ముఖ్యమైన విభాగాలపైనే దృష్టి పెట్టాలని నిర్ణయించుకుంది. దీని పరిణామంగా టెక్నాలజీ, మార్కెటింగ్, కస్టమర్ సపోర్ట్‌తో పాటు కొన్ని బ్యాక్ ఎండ్ టీమ్స్‌లో ఉద్యోగ తొలగింపులు జరిగాయి. ఇంకొకవైపు, టాటా న్యూ ప్లాట్‌ఫామ్‌లో 50 శాతం వాటాను బాహ్య పెట్టుబడిదారులకు విక్రయించే యోచనలో సంస్థ ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. దీనివల్ల సంస్థకు నగదు ప్రవాహం పెంచడంతో పాటు వ్యాపార విస్తరణకు నిధులు సమకూర్చుకునే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే దీనిపై అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రాలేదు. ఇటీవల గ్లోబల్ మార్కెట్ పరిస్థితులు, టెక్ రంగంలో పడిపోయిన డిమాండ్, ఖర్చుల నియంత్రణ వంటి కారణాలతో అనేక కంపెనీలు ఉద్యోగ కోతలు చేపడుతున్నాయి. టాటా గ్రూప్ వంటి పెద్ద సంస్థలో కూడా ఈ పరిస్థితి రావడం మార్కెట్లో ఆందోళనను రేపుతోంది. రాబోయే రోజుల్లో మరిన్ని విభాగాల్లో కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాల్లో చర్చ సాగుతోంది.

# చిన్నారులకు పాన్ కార్డ్ తీసుకోండి..

న్యూఢిల్లీ, నవంబర్ 21: మనగళం, చిన్నప్పటి నుంచే పొదుపు, పెట్టుబడులపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో వారు ఆర్థికంగా బలంగా నిలబడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇదే దిశగా ఇప్పుడు మైనర్లకు కూడా పాన్ కార్డ్ తీసుకునే వెసులుబాటు ఉందని ఆదాయపు పన్ను విభాగం స్పష్టం చేస్తోంది. ఇటీవల చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఒక అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహించింది. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలు స్వయంగా పాన్ కార్డ్‌కు దరఖాస్తు చేయలేరు. వారి తల్లిదండ్రులు లేదా చట్టపరమైన గార్డియన్ వారు ప్రతినిధులుగా దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండూ మార్గాల్లో పూర్తి చేయవచ్చు. దేశంలో నివసించే పిల్లలతో పాటు ఎన్‌ఆర్‌ఐ పిల్లలకు కూడా పాన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసే అవకాశం ఉంది. మైనర్ పాన్ కార్డ్‌లో పిల్లల ఫోటో, సంతకం ఉండవు. వారు 18 ఏళ్లు పూర్తయ్యాక ఫోటో, సంతకంతో కొత్త కార్డ్ కోసం మళ్లీ అప్లై చేయాలి. అయితే, అప్పటికీ పాన్ నంబర్ మాత్రం మారకుండా అదే కొనసాగుతుంది. చిన్నారులకు పాన్ కార్డ్ ఉండటం వల్ల వారి పేరుతో బ్యాంక్ ఖాతాలు సులభంగా తెరవచ్చు. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు, మ్యూచువల్ ఫండ్స్, ఎస్‌ఐపీలు వంటి పెట్టుబడులు చేయడం వీలవుతుంది. అలాగే డీమ్యాట్ ఖాతా ఓపెన్ చేసి వారి పేరుతో షేర్లలో పెట్టుబడి పెట్టొచ్చు. అయితే ఈ అకౌంట్లు పూర్తిగా తల్లిదండ్రులు లేదా గార్డియన్ ఆధ్వర్యంలోనే నిర్వహించాలి. చట్టపరంగా మైనర్లు ట్రేడింగ్, షార్ట్ సెల్లింగ్, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్, కరెన్సీ డెరివేటివ్స్ వంటి పెట్టుబడి లావాదేవీల్లో పాల్గొనలేరు. కానీ లాంగ్ టర్మ్ ఇన్వెస్ట్‌మెంట్‌గా షేర్లు కొనుగోలు చేసి పట్టుకోవచ్చు. గార్డియన్ వారు అకౌంట్‌ను ఆపరేట్ చేయాల్సి ఉంటుంది. పిల్లలు మేజర్ అయిన తర్వాత కొత్త కేవైసీ పూర్తి చేసి అదే అకౌంట్‌ను కొనసాగించుకోవచ్చు. చిన్న వయస్సులోనే పాన్ కార్డు ఉండటం వల్ల పిల్లలకు ఒక ఆర్థిక గుర్తింపు ఏర్పడుతుంది. భవిష్యత్తులో లోన్లు, పెట్టుబడులు, ట్యాక్స్ వ్యవహారాలు సులభం అవుతాయి. అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలకు పాన్ కార్డు తీసి, వారికి పెట్టుబడులపై అవగాహన కల్పించడం ఎంతో అవసరం అని నిపుణులు సూచిస్తున్నారు.

## ఆలూరులో ఘనంగా గుమ్మనూరు శ్రీనివాసులు జన్మదిన వేడుకలు.




( ఆలూరు మనగళం ): గుంతకల్లు నియోజకవర్గం, శాసన సభ్యులు గుమ్మనూరు జయరాము సోదరుడు దేవరగట్టు ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు జన్మదిన వేడుకలు సందర్భంగా, గుమ్మనూరు గ్రామంలో ఉ: 9:00గకు ఇంటి దేవుడైన బసవేశ్వర స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం గుమ్మనూరు నుండి ర్యాలీగా ఆలూరుకు చేరుకొని, స్వగృహం నందు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహిస్తారు. గుంతకల్లు నియోజకవర్గ టీడీపీ నాయకులు, ఆలూరు నియోజకవర్గంలో గుమ్మనూరు ఫ్యామిలీ అభిమానులు తప్పకుండ ఆలూరులో జరిగే జన్మదిన వేడుకలకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. గుమ్మనూరు శ్రీనివాసులు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా, పెద్దఎత్తున ర్యాలీతో నిర్వహిస్తారు. కనుక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొని, గుమ్మనూరు శీనన్న జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలని, గుమ్మనూరు జయరాము అభిమానులు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గుమ్మనూరు అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం.

– మహా గ్రూప్ ఆధ్వర్యంలో హైదరాబాద్, గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహిస్తారు.

( ఆలూరు మనగళం ): మహాభక్తి ఛానెల్ సారథ్యంలో నవంబర్ 26న, సాయంత్రం 5:30 నిమిషాలకు, గచ్చిబౌలి స్టేడియం హైదరాబాదులో తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే శ్రీ శ్రీ శ్రీనివాస కళ్యాణం మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తారు. మహాభక్తి ఛానల్ తరపున ఉమ్మడి తెలుగు రాష్ట్రాల భక్త మహాశయులకు, మహా గ్రూప్ చైర్మన్ మురళీకృష్ణ మీకు నా ప్రత్యేక ఆహ్వానం పలికారు.





# కార్తీకమాస మహోత్సవాలు పురస్కరించుకున్న, శ్రీ భీమలింగేశ్వర స్వామి.

( ఆలూరు మనగళం ): ఆలూరు మండల కేంద్రంలో కోట వీధిలో స్థానికంగా వెలసిన శ్రీ శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం మహోత్సవాలు సందర్భంగా విశేషంగా స్వామి వారికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకము, పుష్పార్చన, బిల్వార్చన, ఆకుపూజా, మరియు లలిత అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీకమాసం మహోత్సవం ముగించుకొని శ్రీ భీమలింగేశ్వర స్వామి వారు ప్రత్యేక అలంకరణతో దర్శనం ఇస్తూ, భక్తులు కోరిన కోరికలు కొంగుబంగారమై తీర్చే దేవుడు మన స్వామి వారు అని అర్చకులు యుగంధర్ స్వామి తెలిపారు. శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయం అతి పురాతనమైనది, ఆలయ అభివృద్ధికై దాతలు సహకరించాలని, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు యుగంధర్ స్వామి, శివరుద్రయ్య స్వామి, మల్లికార్జున స్వామి, ఎర్రిస్వామి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రవేటికరన రద్దు చేయాలి

– కోటి సంతకాల సేకరణలో ఆలూరు ఎమ్మెల్యే వీరుపాక్షి.





( ఆలూరు మనగళం ): ఆలూరు నియోజకవర్గం, హొళగుంద మండలం కొత్తపేట, నేరణికి, నేరణికి తండా గ్రామాలలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మరియు సోదరుడు బుసినే శ్రీరాములు. ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకూడదని ప్రతిగ్రామంలో పార్టీలకతీతంగా ముందుకు వచ్చి సంతకాలు పెడుతున్నారన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ పై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కరోనా సమయంలో కూడా పేదలకు మేలు జరిగే విధంగా 17ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకొని వచ్చినాడు. అందులో ప్రారంభించి 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రజలకు అందుబాటులో తెచ్చారు. మిగతా 12 మెడికల్ కాలేజీలు కూడా 80% పూర్తి చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలని చూస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క మహిళకి నెలకు 1500 ఇస్తానని చెప్పి, ఇప్పుడు చూస్తే ఆ ఉసే లేదు అన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ వాళ్లకు 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇస్తున్న అని చెప్పి ఇప్పుడు చూస్తే ఉన్న పెన్షన్లు కూడా తీస్తున్నారు అని తెలిపారు. జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడుకు ఆలూరు నియోజకవర్గంలో ఉండే నీటి సమస్య గురించి చెప్తే ఇప్పటివరకు పట్టించుకోవడం లేదన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా ఈ కూటమి ప్రభుత్వం భ్రష్టి పట్టిస్తున్నారు. కూటమి ప్రభుత్వనికి రోడ్లు బాగాలేదని ఎన్నిసార్లు చెప్పినా నిమ్మకు నీరు ఎత్తినట్టుగా పట్టించుకోవడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చుడం లేదన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకుండా, రద్దు చేసేంతవరకు మా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరియు మేము పోరాడుతూనే ఉంటామని అన్నారు. ఇక్కడున్న నాయకులందరూ కూడా మీరు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని చెప్పి కోటి సంతకలు చేపించాలన్నారు. అదేవిధంగా ఆలూరు ఏమ్మెల్యే బుసినే విరుపాక్షి సమక్షంలో గ్రామ అనుబంధ విభాగల కమిటీ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు,వైస్ ఎంపీపీలు ఎంపీటీసీలు, కో కన్వీనర్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బీవీర్ అభిమానులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి



మనగళం, కర్నూలు సిటీ : డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని, రోగుల నుండి డబ్బు వసూలు చేస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి నెట్వర్క్ ఆసుపత్రి యాజమాన్యాలను హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్టీఆర్ వైద్య సేవకు సంబంధించి ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలను ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగుల నుండి డబ్బులు తీసుకుంటున్నట్లు ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి 11 ఫిర్యాదులు అందాయన్నారు. ఇకపై ఇలా జరగకూడదని, ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రి నుండి చివరి నిమిషంలో గవర్నమెంట్ హాస్పిటల్ లకు పంపిస్తున్నారని, దీనివల్ల ప్రభుత్వాసుపత్రిలో మరణాల సంఖ్య పెరుగుతోందని, ఇలా చేయకుండా మంచి వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. సిహెచ్సి, ఏరియా హాస్పిటల్ లలో కూడా ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఇన్ పేషెంట్ కేసులు ఎక్కువ సంఖ్యలో చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆరోగ్యశ్రీ కో–ఆర్డినేటర్ డా. భాస్కర్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా.జఫ్రుల్లా , డిఎంహెచ్వో డా.భాస్కర్, సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# గూడూరు పట్టణంతో పాటు మండలంలోని గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి సిపిఎం డిమాండ్

మన గళం గూడూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలోని గూడూరు పట్టణంలో మరియు మండలంలో ని గ్రామాలలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పాలకులు, అధికారులు విఫలమయ్యారని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే, మోహన్ విమర్శించారు,, గూడూరు పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కొరకు గూడూరులో మున్సిపాలిటీ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ప్రాంతీయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన సిపిఎం నాయకులు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది,, ఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి

జే,మోహన్ మాట్లాడుతూ.... గూడూరు పట్టణంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, దశాబ్దాలు గడిచిన సమస్య పరిష్కారం కావడం లేదని, గూడూరును మున్సిపాలిటీ చేసి ప్రజలపై పన్నుల భారాలు వేసి పన్నులు వసూలు చేస్తున్నారు తప్ప ప్రజలకు మంచినీటి సమస్య గాని కనీస వసతులు కల్పించడంలో గాని అధికారులు పాలకులకు చేతులు రావడంలేదని,, గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ 54 కోట్లతో గూడూరు పట్టణానికి నాలుగు దిక్కుల స్తంభాలుగా నాలుగు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టి మధ్యలోనే ట్యాంకుల నిర్మాణం ఆగిపోయిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పాలకులు, నాయకులు ఈ ట్యాంకుల నిర్మాణం గురించి మాట్లాడడం లేదని, పట్టణ ప్రజల దాహార్తిని తీర్చడానికి నిర్మాణం చేపట్టిన నాలుగోవ రెడ్డి ట్యాంకుల పనులు వెంటనే పూర్తి చేసి గూడూరు పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించాలని, గూడూరు పట్టణంలో రోడ్డు విస్తరణ లేకపోవడంతో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతోందని, ట్రాఫిక్ సమస్య పరిష్కారం కొరకు రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని, గూడూరు నగర పంచాయతీ చేయడంతో ఉపాధి హామీ పథకాన్ని రద్దు కావడంతో ఇక్కడున్న పేద ప్రజలు వేసవికాలంలో పనులు లేక వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ పథకాన్ని గూడూరు పట్టణానికి అమలు చేసి పేద ప్రజలందరికీ ఉపాధి



పనులు కల్పించాలని, మునగాల రోడ్డులో ఉన్న డంప్యాడ్ వల్ల ఆ ప్రాంతంలోని ప్రజలందరూ కంపాడు నుంచి వస్తున్న దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, ప్రజల ఇబ్బందులను గుర్తించి డంప్యార్డును దూర ప్రాంతానికి తరలించాలని, గూడూరు పట్టణంలో నీ ఎస్సీ కాలనీలోని మూడవ వార్డులో,తూర్పు బీసీ కాలనీలో మహిళలకు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, వెంటనే మరుగుదొడ్ల నిర్మించి మహిళల ఇబ్బందులు తొలగించాలని, గూడూరులో ఉన్న ప్రాథమిక వైద్యశాలను 100 పడకలకు అభివృద్ధి చేసి 24 గంటల వైద్యులను అందుబాటులో ఉంచాలని, మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాలని, గూడూరులో పెండింగ్ లో ఉన్న మున్సిపల్ కార్యాలయాన్ని పూర్తి చేయాలని, గూడూరులో ఎమ్మార్వో కార్యాలయాన్ని నూతనంగా నిర్మించాలని, అదేవిధంగా నాగలాపురం బూడిదపాడు, పెంచికలపాడు, జులకల్ గ్రామాలలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, చనుగొండ్ల గ్రామంలో నాలుగు ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించి నీటిని నిల్వ చేయాలని, గ్రామంలో కుంటలు శుభ్రం చేసి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడాలని, ఇలా గూడూరు పట్టణం తో పాటు




గ్రామాలలో ప్రజా సమస్యల అనేకంగా ఉన్నాయని వీటిని వెంటనే అధికారులు పాలకులు పరిష్కరించాలని గూడూరు మున్సిపల్ కార్యాలయంలో సమస్యలపై వినతి పత్రం తీసుకోవడానికి అధికారులు ఎవరు లేకపోవడంతో చైర్మన్ వెంకటేశ్వర్లు గారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది, ఇప్పటికైనా ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం పార్టీగా ప్రజానీకాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు, అనంతరం మండలంలోని సమస్యలపై ఎమ్మార్వో వెంకటేష్ నాయక్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది, కార్యక్రమంలో గూడూరు సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యులు రవి,నాయకులు మధు, శేఖర్, దానమన్న, నాగేష్, గుంటప్ప,నాగలాపురం సిపిఎం నాయకులు ప్రతాప్, నాగమద్దిలేటి, మధు, సుంకన్న, గూడూరు హమాలి కార్మిక సంఘం నాయకులు సుంకన్న, ముని అప్ప, గోపి, బాలు, పవన్, మహేష్,ఏసేపు, కొల్ల రవి, మరియు హమాలి కార్మికులు పాల్గొన్నారు

# అంకాళమ్మ వారికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు (21.11.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

# శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారికి ఊయలసేవ

మనగళం శ్రీశైలం :: లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (21.11.2025) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు



చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయలసేవను పురస్కరించుకుని



శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది

# చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గ్రామ టిడిపి నాయకులు....

నందవరం నవంబర్ 21 మనగళం న్యూస్ :: నందవరం మండల పరిధిలోనే కనకవీడు గ్రామంలో కనివిని ఎరగని రీతిలో అన్నదాత సుఖీభవ ఒక్కో రైతుకు 7000 చొప్పున ప్రతి రైతుకు అకౌంట్లో పడడం జరిగినది రైతులు ఆనందంగా హర్షం వ్యక్తం చేస్తూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నారా లోకేష్ ఎమ్మిగనూరు శాసనసభ్యులు బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని గ్రామ టీడీపీ నాయకులు డబ్బా ఈరన్న తెలియజేశాడు రైతులు అందరూ సంతోషం వ్యక్తం చేశారు మన కనకవీడు గ్రామంలో అన్నదాత సుఖీభవ కింద 1963 మంది రైతులకు 7000 చొప్పున ప్రతి ఒక్క రైతుకు పడడం జరిగినది అగ్రికల్చర్ వ్యవసాయ అధికారులకు కనక వీడు గ్రామ అధ్యక్షుడు డబ్బా ఈరన్న అలాగే నాయకులు కార్యకర్తలు సోషల్ సోషల్ మీడియా కార్యవర్గ సభ్యులు రైతు సోదరులు బూతు కన్వీనర్ లు మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రైతులు అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.



# అవయవ దానం గొప్పది

– నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




మనగళం, ప్రత్యేక ప్రతినిధి : అవయవ దానం ప్రాణాలకు ప్రాణం ఇచ్చే మహోన్నత సేవ అని, అవయవ దానానికి దాతలు ముందుకు రావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పార్లమెంట్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ స్థాండింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. శుక్రవారం న్యూఢిల్లీలో పార్లమెంటు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మానవ అవయవాలు, కణజాల మార్పిడిపై చట్టాలు, దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధుల నివారణ, చికిత్స విషయాలపై వైద్య నిపుణులతో కలిసి చర్చించారు. భారత దేశంలో అవయవ దానానికి మరిన్ని అవగాహన కార్యక్రమాలు, బలమైన చట్టాల రూపకల్పనకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రయత్నాలు చర్యలు అభినందనీయం అన్నారు. దేశ వ్యాప్తంగా అవయవ దానం %-% ప్రాణాలకు ప్రాణం ఇచ్చే మహోన్నత సేవ ఆంటూ ప్రచారం, అవగాహన చేద్దాం అని సమావేశంలో తీర్మానం చేశాం అని చెప్పారు. అవయవ దానం కోసం దాతలు ముందుకు వచ్చి ఆపదలో ఉన్న వారికీ ప్రాణదానం చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపునిచ్చారు.

# ముగిసిన కార్తీకమాస శివచతుస్సప్తాహ భజనలు





మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం కార్తీకమాసమ%శీ%తా నిర్వహించిన శివచతుస్సప్తాహ భజనలు మార్గశిర శుద్ధ పాడ్యమి అయిన ఈ రోజు (21.11.2025)తో ముగిసాయి. కార్తీక శుద్ధపాడ్యమి (22.10.2025) రోజున ప్రారంభించబడిన ఈ భజన కార్యక్రమంలో కార్తీకమాసమ%శీ%త కూడా నిరంతరంగా రేయి%శీ%బవళ్ళు అఖండ శివపంచాక్షరి నామభజనను చేయడం జరిగింది. కాగా ఈ భజనలలో కర్నూలు జిల్లాకు చెందిన మూడు భజన బృందాలకు మరియు కర్ణాటకకు చెందిన మూడు భజన బృందాలకు అవకాశం కల్పించబడింది. శ్రీ గురునిమిషాంబదేవి భజన మండలి, కర్నూలు ( 22.10.2025 నుండి 27.10.2025 వరకు ), శ్రీ లక్ష్మీచెన్నకేశవ నాటక కళాభజన మండలి, కర్నూలు (27.10.2025 నుండి 01.11.2025 వరకు),శ్రీ గంగాభవాని సమేత కేదారేశ్వర స్వామి దేవస్థానం కమిటీ, కర్నూలు ( 01.11.2025 నుండి 06.11.2025 వరకు శ్రీ మౌళీ బసవేశ్వర భజన సంఘ్, గోపనదేవరహళ్ళి, రాయచూర్ జిల్లా (06.11.2025 నుండి 11.11.2025 వరకు), శ్రీ మల్లికార్జున భజన మండలి, సుంకేశ్వరహాల్, రాయచూర్ జిల్లా, కర్ణాటక ( 11.11.2025 నుండి 16.11.2025 వరకు ) శ్రీ ప్రభులింగ సేవా సంఘ్, గోపనదేవరహళ్ళి, రాయచూర్ (16.11.2025 నుండి 21.11.2025 వరకు), వారు భజనలను చేయడం జరిగింది. కాగా ఈ నాటి ముగింపు కార్యక్రమ%శీ%లో అర్చకస్వాములు తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య సూత్రాలు పాటించాలి

**– శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సురేష్**





మనగళం, కర్నూలు సిటీ : ప్రతిఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని శ్రీచైతన్య విద్యా సంస్థల ఏజీఎం సురేష్ సూచించారు. శ్రీనగర్ కాలనీ లోని శ్రీచైతన్య కే4 బ్రాంచ్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎస్ బీ సుహాసిని ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా ప్రోగ్రామ్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీనగర్ కాలనీలో ఆరోగ్య సూత్రాలు పాటించాలని నినాదాలు చేస్తూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. డ్రమ్స్ మోతల మధ్య ర్యాలీ సందడిగా సాగింది. ఈ సందర్భంగా ఏజీఎం మాట్లాడుతూ ఆరోగ్యం ప్రాముఖ్యతను పిల్లలు తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. వ్యక్తిగతంతోపాటు పరిసరాల శుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఆర్ ఐ రామాంజనేయులు పిల్లలు పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలను వివరించారు. ప్రిన్సిపాల్ ఎస్ బీ సుహాసిని మాట్లాడుతూ ఫిట్ ఇండియా ఉద్యమం 2019లో ఆగస్టు 29 న ఖేల్ దివాస్ నాడు భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారని గుర్తు చేశారు. మేజర్ ధ్యాన్ చంద్ పుట్టిన రోజు సందర్భంగా ఏటా ఖేల్ దివాస్ నిర్వహిస్తున్నారని చెప్పారు. ఇది దేశవ్యాప్తంగా ఉద్యమం అన్నారు. ప్రజలు తమ రోజువారి జీవితంలో శారీరక వ్యాయామం, క్రీడాలను అభ్యాసం చేసి ఆరోగ్యంగా, దృఢంగా ఉండేందుకు ఈ ఉద్యమం ప్రోత్సహిస్తుందని వివరించారు. ఫిట్ గా ఉండడానికి రోజువారి వ్యాయామం ఎంత అవసరమని, పిల్లలు చిన్నప్పటి నుంచి వ్యాయామాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రత్యేకించి వ్యక్తిగతంతోపాటు పరిసరాల శుభ్రత పాటించాలని, అప్పుడో వ్యాధులు దరిచేరవని వివరించారు. డోర్ టు డోర్ తిరిగి మహిళలు, పురుషుల ఆరోగ్యం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో శ్రీచైతన్య కే4 బ్రాంచ్ స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'జల సమర దీక్ష'కు తరలిరండి

- గుండ్రేవుల జలాశయమే ప్రగతికి నాంది
- 24న వేలాది మందితో కర్నూలులో భారీ ర్యాలీ
- కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష





మనగళం, సి.బెళగల్/ గూడూరు/ కోడుమూరు: కర్నూలు నగరంలోని ధర్నా చౌక్ వద్ద ఈ నెల 24, 25వ తేదీల్లో కర్నూలు ప్రగతి సమితి ఆధ్వర్యంలో చేపట్టనున్న'జల సమర దీక్ష'కు జిల్లా నలుమూలల తరలి రావాలని కేపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రాలు సి.బెళగల్, గూడూరు, కోడుమూరులో జల సమర దీక్ష గోడ పోస్టర్లను రైతులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ దేశంలో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో మన జిల్లా ఉండటం బాధాకరమైన విషయమని, ఇక్కడి నుండి హేమాహేమీలు, రాజకీయ ఉద్దండులు ప్రాతినిధ్యం వహించినప్పటికి ఎవరికి ఒరిగేదేమీ లేదన్నారు. ఇకనైనా మన ప్రాంతం కోసం మనమే పోరాటం చేద్దామని, జల సమర దీక్షకు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. కర్నూలు నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లో 10 లక్షల మందికి తాగునీరు, జిల్లాలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం ఉన్న గుండ్రేవుల ప్రాజెక్టును వెంటనే నిర్మాణం జరిగితే జిల్లా మొత్తం సస్యశ్యామలం కావడమే కాకుండా ప్రగతి పునాది పడుతుందని చెప్పారు.

# హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి



**– ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్**

మనగళం, కర్నూలు క్రైం : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ సూచించారు. కర్నూలు పట్టణంలోని రాజ్ విహార్, సి. క్యాంపు తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులకు సీఐ రోజా పువ్వు ఇచ్చి అభినందించారు. అదేవిధంగా హెల్మెట్ ధరించని వారికి అరగంట సమయం ఇచ్చి హెల్మెట్ తెచ్చుకున్నాక ప్రమాదాల మూలంగా జరిగే నష్టాలను వివరించి పంపారు. హెల్మెట్ ధరించని, పత్రాలు లేని వాహన చోదకులకు జరిమానా విధించారు. దాదాపు 50 మందికి ఒక్కొక్కరి పై రూ. 1035 జరిమనాలు విధించారు. ఇప్పటి నుంచైనా హెల్మెట్ వాడడం అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ మాట్లాడుతూ డ్రైవింగ్ నిబంధనలు పాటించనందునే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనుకోకండా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ ఉంటే ప్రాణాలు కాపాడుకోవచ్చని సూచించారు. అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదమని, ప్రతిఒక్కరూ డ్రైవింగ్ నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా సీఐ సూచించారు.

# ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ





మనగళం, మద్దికెర : పత్తికొండ నియోజకవర్గం, మద్దికెర మండలం, ఏడవలి గ్రామంలో శుక్రవారం దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. టీడీపీ శ్రేణులు, అభిమానుల మధ్య ఎన్టీఆర్ విగ్రహాన్ని పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు ఆవిష్కరించారు. ఏడవలి గ్రామం అంతా పండుగ వాతావరణాన్ని తలపించింది. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఎన్టీఆర్ గారికి ఘన నివాళులు అర్పించారు. "జై ఎన్టీఆర్" నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది. ఈ సందర్భంగా శ్యామ్ కుమార్, తిక్కా రెడ్డి ... ఎన్టీఆర్ సేవలను గుర్తు చేశారు. పేద ప్రజల ఆకలి, ఆశలు, కలలను గుండెల్లో పెట్టుకొని పనిచేసిన మహానాయకుడని, తెలుగు భాష, తెలుగు జాతి, తెలుగు గౌరవాన్ని ప్రపంచానికి చాటిన యుగపురుషుడని పేర్కొన్నారు

# మార్కెట్‌లోకి హెూండా ఎలివేట్ ఏడీవీ

హైదరాబాద్, నవంబర్ 21: మనగళం, హెూండా కార్స్ ఇండియా సంస్థ తన సరికొత్త ఎస్‌యూవీ వాహనం 'ఎలివేట్ ఏడీవీ'ను భారత మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది. యువతను ఆకట్టుకునేలా స్పోర్టీ లుక్, ఆధునిక డిజైన్‌తో పాటు పలు ఆధునిక ఫీచర్లను ఈ కొత్త వేరియంట్‌లో అందించినట్లు కంపెనీ మార్కెటింగ్ అండ్ సేల్స్ విభాగం వైస్ ప్రెసిడెంట్ కునాల్ బెహల్ తెలిపారు.

ఈ ఎలివేట్ ఏడీవీ కారును రెండు వేరియంట్లలో విడుదల చేశారు. హైదరాబాద్‌లో దీని ఎక్స్ షోరూమ్ ధర పదిహేను లక్షల ఇరవై వేల రూపాయల నుంచి పదిహారు లక్షల అరవై ఆరు వేల ఎనిమిది వందల రూపాయల వరకు ఉంది. శక్తివంతమైన ఇంజిన్, మెరుగైన గ్రౌండ్ క్లియరెన్స్, మసిల్ లుక్ బంపర్లు, స్పోర్టీ వీల్స్ వంటి అంశాలు ఈ వేరియంట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

తెలుగు రాష్ట్రాలు తమకు అత్యంత కీలక మార్కెట్లుగా మారాయని హెూండా పేర్కొంది. మొత్తం అమ్మకాలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వాటా దాదాపు ఏడు శాతం వరకు ఉందని వివరించింది. ఈ ప్రాంతాల్లో ఎలివేట్ ఏడీవీకి మంచి స్పందన వస్తుందని కంపెనీ భావ వ్యక్తం చేసింది.

అంతేకాదు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో 'అల్ఫా ఈవీ' అనే కొత్త విద్యుత్ కారును కూడా భారత మార్కెట్‌లో విడుదల చేయబోతున్నట్లు హెూండా ప్రకటించింది. ఈ వాహనానికి సంబంధించిన చార్జింగ్ సౌకర్యాల కోసం ఇప్పటికే పలు సంస్థలతో చర్చలు జరుగుతున్నట్లు తెలిపింది. ఈ కొత్త ఈవీ కారును భారత్‌లోనే తయారు చేసి జపాన్‌తో పాటు మరికొన్ని దేశాలకు ఎగుమతి చేయనున్నట్లు కూడా కంపెనీ స్పష్టం చేసింది. పెట్రోల్, ఎలక్ట్రిక్ వాహనాల రెండింటిలోనూ తమ మార్కెట్ స్థితిని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని హెూండా అధికారులు పేర్కొన్నారు. ఎలివేట్ ఏడీవీతో తమ ఎస్‌యూవీ విభాగంలో మంచి పురోగతి సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# మన ఊరు మన పచ్చదనం

**– దుకాణం వాళ్లకు అవగాహన కలిగిస్తున్న ఎంపీడీవో పుల్లయ్య..**







నందవరం నవంబర్ 21 మనగళంన్యూస్ : నందవరం మండలంలోని నందవరం గ్రామంలో మన ఊరు మన పచ్చదనం కార్యక్రమం భాగంగా ఎంపీడీఓ పుల్లయ్య జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి గారి యొక్క ఆదేశాల మేరకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం మండల పరిషత్తు కార్యాలయంలో మండలము నందలి అందరూ హరిత రాయబారులకు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు స్థానికేకరణ పై శిక్షణ ఇవ్వడం జరిగినది ఈ శిక్షణలో భాగంగా మండలం నందు ఒక గ్రామ పంచాయతీని ఎంపిక చేసుకొని ఆ గ్రామపంచాయతీలో మండలం నందలి అందరూ హరితరాయబారులతో పచ్చదనము పరిశుభ్రత పై అవగాహన కల్పించే విధంగా గ్రామంలో ప్రధాన వీధులలో ఇంటి నుండి చెత్త సేకరణ మరియు ఐవిఆర్ఎస్ కాల్స్ పై అవగాహన కలిగించి మరియు రోడ్డు ప్రక్కన ఉన్న చెత్త దిబ్బలను తొలగించి ప్రధాన వీధుల గుండా హరిత రాయబారులతో ర్యాలీ నిర్వహించివిజువల్లి క్లీన్ విలేజ్ గా రూపుదిద్దుకున్నట్లు,అదేవిధంగా గ్రామాలలో పారిశుధ్యమును మెరుగుపరుచుటలో హరిత రాయబారం యొక్క ప్రాధాన్యత, అదేవిధంగా ప్రమాదవశత్తు హరిత రాయబారులు గురి అయితే ప్రభుత్వం నుండి వచ్చే బీమా సౌకర్యాల గురించి,పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నప్పుడు పారిశుద్ధ కార్మికులు తీసుకోవలసిన ఆరోగ్య సంబంధమైన జాగ్రత్తలను వారికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి వివరించడం జరిగినది. నందవరం మండలంలోని బస్టాండ్ లో ఉన్నటువంటి దుకాణం యాజమానులకు మన ఊరు మన పచ్చదనం గురించి అవగాహన కల్పిస్తూ పరిశ్రమలను పరిశుభ్రంగా ఉంచుకొని వచ్చిన కస్టమర్లకు ప్లాస్టిక్ కవర్లు వాడకుండా ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారము వేయకూడదని దుకాణం యాజమాన్లకు తెలియజేశారుఈ కార్యక్రమంలో మండల పరిషత్తు పరిపాలన అధికారి కృష్ణమూర్తి మండలము నందలి అందరూ పంచాయతీ కార్యదర్శులు అందరూ హరితరాయబారులు ఎమ్మార్పీ విక్రమ్ పాల్గొన్నారు.



Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP.
Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.